www.siridaily.com
RNI TG TEL/ 26/A0381

# సిరి

People's Voice  వార్తపత్రిక

శుక్రవారం
27-02-2026

సంపుటి (Volume) : 2
సంచిక (Issue) : 69

PUBLISHED FROM : SANGAREDDY, MEDAK
పేజీలు : 10  వెల : 4/

## మెకానికల్ బాజాసే ఇండియా 2026 పోటీలు

- గురువారం స్టాటిక్, డైనమిక్ ఈవెంట్ల పరీక్షల నిర్వహణ
- మెదక్ జిల్లాలో ఈ పోటీలు జరగడం అభినందనీయం
- మెదక్ ఎస్ పి డి.వి. శ్రీనివాసరావు

6







# ప్రభుత్వ భూమి కాజేస్తున్న మాయగాళ్ళు!?

## తెల్లాపూర్‌లో హెచ్ఎండీఏ భూములపై కన్ను

- ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు
- రికార్డులపై అనుమానాల మబ్బు
- రెవెన్యూ మంత్రి ఆదేశించినా పట్టింపులేదా ?
- అనుమానాలు వ్యక్తం చేస్తూనే అనుమతులు మంజూరు
- అధికారుల పనితీరుపై అసహనం





అధికారుల అండదండలు...పాలకుల సహకారం వెరసి ప్రభుత్వ భూములను కబ్జాదారులు అప్పనంగా కాజేస్తున్నా ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు...అన్యాయం జరుగుతుందని ఫిర్యాదులు వస్తే కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితమవుతున్నారు...దీంతో కబ్జాదారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్తులు కట్టడం, ప్లాట్లుగా చేసి విక్రయించడం పరిపాటిగా మారింది. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న భూములను ఫెన్సింగ్ తొలగించి లే అవుట్లు చేసి బహిరంగంగా విక్రయిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది...కోట్ల రూపాయల ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కబ్జాపై ఆరోపణలు వినిపిస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఓవైపు భూభాగ పరిమితులపై అనుమానాలు వ్యక్తమవుతుంటే మరోవైపు అనుమతులకు ఎలా మంజూరు చేస్తున్నారో అర్థంగాని ప్రశ్న...ఈ విషయంలో సాక్షాత్తు రెవెన్యూ శాఖా మంత్రి హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా అధికారులు దులిపేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ సర్వే నంబర్ 323లో నెలకొన్న అక్రమాలపై సిరి దినపత్రిక వరుస కథనాలను అందించనుంది..

- రామచంద్రపురం, (సిరిన్యూస్)

వివరాలు 3లో

## కొత్త ఒరవడి సృష్టించేనా

- మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్
- కొత్త కలెక్టర్ పై కోటి ఆశలతో జిల్లా ప్రజలు
- భూ కబ్జాలు, ఇల్లీగల్ నిర్మాణాలపై కొరడా ఝులిపించేనా!
- ఫస్ట్ డే అధికారులతో బిజీబిజీ..
- గ్రాండ్ వెల్కం చెప్పిన ఆఫీసర్లు



5

మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి26(సిరి న్యూస్) మెదక్ జిల్లా కలెక్టర్ గా వచ్చిన ప్రతిమా సింగ్ పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కొత్త కలెక్టర్ పాలనలో జిల్లా నూతన ఒరవడి సృష్టించాలని కోరుకుంటున్నారు. మెదక్ వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాకు ఈమె ను నియమించడంతో మెరుగైన ఫలితాలు రావచ్చని జిల్లా ప్రజలు, ఉద్యోగ, అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే మెదక్, రంగారెడ్డి జిల్లాలో ఆమె అడిషనల్ కలెక్టర్ గా పనిచేసి తనదైన మార్క్ సంపాదించుకున్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పాలన వ్యవహారాలు ఆమె సమర్ధవంతంగా చేపడుతారు. విధుల పట్ల నిక్కచ్చిగా వ్యవహరిస్తారనే పేరుంది.

## రాయితీ పై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతి ద్వారా పంపిణీ
- రైతు,బంధు, రైతు బీమా అందించడంలో ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

4



## అర్ధరాత్రి కలెక్టర్ విస్తృత తనిఖీలు

- సిబ్బంది సమయపాలన , రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, రామాయంపేట
- ఆస్పత్రి పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

8

# ఇష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పదో తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణుల చే ప్రత్యేక తరగతులు ప్రారంభం
- 8 వేల మంది విద్యార్థులకు సొంత నిధుల చే ప్రత్యేక మోటివేషన్ క్లాసులు
- పరీక్షా సామాగ్రి పంపిణీ

**పటాన్ చెరు, పిబ్రవరి 26, (సిరి న్యూస్):** ప్రతి విద్యార్థి జీవితంలో 10 వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, ఇష్టపడి చదివి, అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. గురువారం పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో.. పటాన్ చెరు, జెపి కాలనీ డివిజన్ల తో పాటు ఇస్నాపూర్ మున్సిపాలిటీ, ఇంద్రేశం మున్సిపాలిటీ, పటాన్చెరు మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 10 వ తరగతి విద్యనభ్యసిస్తున్న 3000 వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి పరీక్ష సమయంలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశంపై ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చంద్రయ్యచే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇంట్లో ఫోన్లు, టీవీలకు పిల్లలను దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సొంత నిధుల చే కొనుగోలు చేసిన పరీక్ష మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర రావు నాయక్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల హెడ్ మాస్టర్లు, కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక కుప్పలు సీజ్ !



**మెదక్,ఫిబ్రవరి26, (సిరి న్యూస్):** పాపన్నపేట మండల పరిధిలోని గాజుల గూడెం శివారులో అక్రమంగా నిల్వ చేసిన 30 ఇసుక కుప్పలు సీజ్ చేసినట్లు పాపన్నపేట తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజీరా నది నుండి అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను తరలిస్తే కటిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గురువారం రోజు పోలీసులు, రెవెన్యూ సిబ్బందితో సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎస్ ఐ సారా శ్రీనివాస్ గౌడ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ సామాజిక వర్గానికి మోక్షం దక్కేనా ?

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అసెంబ్లీ చైర్మన్ కొనింటి మహేష్



**జిన్నారం పిబ్రవరి 26( సిరి న్యూస్ )** జిన్నారం మున్సిపల్ కొనింటి మహేష్ పటాన్ చేరు అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్రికా ముఖంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిస్తూ మాట్లాడుతూ జిన్నారం మండలంలో స్వతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఎస్సీ సామాజికవర్గం అణిచివేతకు గురవుతూనే ఉంది, జిన్నారం మండలం 1986లో ఏర్పాటు అయ్యింది కానీ ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ పరంగా కానీ పార్టీలపరంగా ఉన్నత పదవులు దక్కకుండా అగ్రవర్ణాల నాయకులు కుట్రలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎస్సీ సామాజిక వర్గ ప్రజల ఓట్లతో గెలిచి గద్దనేక్కుతున్న వివిధ పార్టీల నాయకులు ఆ దళిత సామాజిక వర్గానికి రిజర్వేషన్ లు కానీ, ఉన్నత రాజకీయ పదవులు ఇప్పటివరకు దక్కకుండా చేశారని ఆ సామాజిక వర్గం నుంచి గట్టిగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి రాజకీయ దురుద్దేశం ఉండకపోతే ఇన్నేళ్లలో జిన్నారం మండలానికి ఎస్సీ రిజర్వేషన్ కానీ వివిధ పార్టీ ల మండల అధ్యక్ష పదవుల్లో ఆ జాతి నాయకులు ఎందుకు లేరని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ రిజర్వేషన్ వచ్చిన అగ్రవర్ణాల నాయకులు తారుమారు చేసి తమకు అనుకూలంగా రిజర్వేషన్ మార్చుకున్నారు తప్ప నిరుపేద వర్గాలకు చెందిన ఎస్సీలను ప్రజాప్రతినిలుగా ఎదగకుండా అడ్డుకట్ట వేశారని ఆ జాతి నాయకులుగట్టిగా నమ్ముతున్నారు. కనీసం జిల్లా మండల అధ్యక్ష పదవుల్లో సైతం దళిత సామాజిక వర్గ జాతి నాయకులను కేటాయించడంలోనూ అన్ని పార్టీ నాయకులు విపులమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్లల్లు నూతన మున్సిపాలిటీగా ఏర్పాటైన జిన్నారం కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ వస్తే అణగారిన వర్గాల నాయకులు ఎదగకూడదని దురుద్దేశంతో కొంతమంది తమకు అనుకూలంగా రిజర్వేషన్ మార్చుకున్నారన్న అపవాద మూటగట్టుకుంది, కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా జిన్నారం గుమ్మడిదల గడ్డపోతారం మున్సిపల్లలో మండలంలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గాన్ని రాజకీయ ఎదుగుదలకు తోడ్పాటునందిస్తూ వారికి కిందిస్థాయి పదవుల్లో స్థానం కల్పిస్తారని ఆశిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకులకు ప్రాతినిధ్యం కలిగిస్తూ పలు పదవులలో అవకాశాలు ఇవ్వాలని పటాన్చెరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొనింటి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ లో చేరిన జంగంపేట కాంగ్రెస్ నాయకుడు

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం పిబ్రవరి( 26 సిరి న్యూస్ )** రాష్ట్ర ప్రజలందరూ తిరిగి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట చెందిన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి రాంబాబు గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం.. కార్యకర్తల కృషితో నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జెండా ఎగర వేసామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకొని పోవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, గంగా రెడ్డి, శంకర్, శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రెడ్డి, మధు, దుర్గేశ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ రావు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూమి కాజేస్తున్న మాయగాళ్ళు!?


## తెల్లాపూర్‌లో హెచ్ఎండీఏ భూములపై కన్ను

- ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు
- రికార్డులపై అనుమానాల మబ్బు
- రెవెన్యూ మంత్రి ఆదేశించినా పట్టింపులేదా ?
- అనుమానాలు వ్యక్తం చేస్తూనే అనుమతులు మంజూరు
- అధికారుల పనితీరుపై అసహనం

**అధికారుల అండదండలు...పాలకుల సహకారం వెరసి ప్రభుత్వ భూములను కబ్జాదారులు అప్పనంగా కాజేస్తున్నా ఎవరికీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు...అన్యాయం జరుగుతుందని ఫిర్యాదులు వస్తే కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితమవుతున్నారు...దీంతో కబ్జాదారులు యథేచ్ఛగా ప్రభుత్వ భూముల్లో బహుళ అంతస్తులు కట్టడం, ప్లాట్లుగా చేసి విక్రయించడం పరిపాటిగా మారింది. హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్న భూములను ఫెన్సింగ్ తొలగించి లే అవుట్లు చేసి బహిరంగంగా విక్రయిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది.. కోట్ల రూపాయల ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కబ్జాపై ఆరోపణలు వినిపిస్తున్నా ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఓవైపు భూభాగ పరిమితులపై అనుమానాలు వ్యక్తమవుతుంటే మరోవైపు అనుమతులకు ఎలా మంజూరు చేస్తున్నారో అర్థంగాని ప్రశ్న...ఈ విషయంలో సాక్షాత్తు రెవెన్యూ శాఖా మంత్రి హెచ్చరికలు జారీ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా అధికారులు దులిపేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ సర్వే నంబర్ 323లో నెలకొన్న అక్రమాలపై సిరి దినపత్రిక వరుస కథనాలను అందించనుంది..**







**రామచంద్రపురం, (సిరిన్యూస్)** ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చట్టాలు, ప్రత్యేక యంత్రాంగం ఉన్నప్పటికీ సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్ ప్రాంతంలో కోట్ల రూపాయల విలువైన భూములపై అక్రమాల ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా హెచ్ఎండీఏ అధీనంలోని సర్వే నం.323 పరిధిలో ఫెన్సింగ్ తొలగింపు, లే అవుట్‌ల రూపకల్పన, వందలాది ప్లాట్ల విక్రయం జరిగినట్లు వెలుగులోకి వస్తున్న సమాచారం కలకలం రేపుతోంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత కలిగిన హైడ్రా ఈ అంశంపై స్పందిస్తుందా? లేక ఇది కూడా ఫైళ్లకే పరిమితమవుతుందా? అన్న ప్రశ్నలు స్థానికుల్లో వినిపిస్తున్నాయి.

### రికార్డుల గందరగోళం... అసలు వాస్తవం ఎక్కడ?

ఫిర్యాదుల నేపథ్యంలో రెవెన్యూ విభాగం సంయుక్త సర్వే నిర్వహించినట్లు సమాచారం. ప్రాథమికంగా కొంతభాగం ప్రభుత్వ భూమిలోకి చేరిందన్న నిర్ధారణలు వెలువడినట్టు అధికారవర్గాలు చెబుతున్నాయి. అయితే అధికారిక ప్రకటన వెలువడకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రత్యేకంగా ప్లాట్ నంబర్లు 657 నుంచి 663 వరకు భూభాగ పరిమితులపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అదే ప్రాంతంలో నిర్మాణ అనుమతులు మంజూరు కావడం ప్రశ్నార్థకంగా మారింది.



### రెక్టిఫికేషన్ ముసుగు?


వివాదాస్పద ప్లాట్లకు క్లియర్ టైటిల్ ఉన్నట్లుగా చూపించేందుకు 'సేల్ డీడ్ రెక్టిఫికేషన్' ప్రక్రియను వినియోగించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే భూమి వివిధ రికార్డుల్లో భిన్నంగా నమోదైందా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఇంకా పార్క్ స్థలంగా గుర్తించిన ప్రదేశంలో అపార్ట్‌మెంట్ నిర్మాణం జరిగిందన్న ఆరోపణలు వెలువడటంతో విషయం మరింత సీరియస్‌గా మారింది. ఇది నిజమైతే ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాల దుర్వినియోగంగా పరిగణించాల్సి ఉంటుంది.

### మంత్రి ఆదేశాలున్నా అమలు సున్నా...

రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాచారం ఉన్నప్పటికీ, నేలమట్ట స్థాయిలో స్పష్టమైన చర్యలు కనిపించడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు వేగంగా కొనసాగుతుండటం, ప్లాట్లు విక్రయానికి సిద్ధమవు తుండటం కొనుగోలుదారుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.

### సాధారణ వివాదమా? భారీ కుంభకోణమా?

తెల్లాపూర్‌లో జరుగుతున్నది సాధారణ సరిహద్దు వివాదమా? లేక కోట్ల రూపాయల ప్రభుత్వ భూములపై పెద్ద స్థాయి భూ కుంభకోణమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంబంధిత శాఖలు అధికారికంగా ముందుకు వచ్చి పూర్తి స్థాయి నివేదిక విడుదల చేయకపోతే, ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



To
The Hon'ble Minister for Revenue,Housing & I&PR
Shri Ponguleti Srinivas Reddy garu
Telangana state

26/10/2024.

Subject: Complaint on illegal HMDA land occupation.

Respected Sir,

With great regret I, G Niranjan Rao Social Worker & Telangana Activist would like to inform you of the illegal occupation of land in our Tellapur Sy no 324... Sangareddy District...The said Sy no land is a Litigant land for over the past few years... Where some parts of sy no 323, 324, 324,325,326 are assinged lands, Ex Servicemen, political Suffers, Patta land's ...During the Ex Chief minister of United Andra Pradesh Shri Rajashekar Reddy tenure the government has acquired Some extent of around 400 acres land for taking up Techno City Project...But due to some reasons the project was not initiated Successfully..Since then the HMDA Authorities have erected Iron Fencing to Protect Entire land from Encroachers....In Recent years basing on the hon'ble High court order's the previous government has issued a Memo No 10095/Assn.IV/A2/2014-14, The Government has decided that an extent of Ac.30.14 gts situated in Sy no 323/6 323/4, 324/2 ,325/2 shall be treated on par with the patta lands,in Compliance with court order's...Which are in lay out of the Industrial Employees Co operative House building Society..

But the encroachers have been trying to encroach beyond these lands and occupy some lands...


There are many open spaces and some of them were included in the Techno City Project.. but recently some Realtors and land brokers have forcibly demolished the Fencing of techno city lands & taken over the Plots and registered by manipulating the Sy nos Which are not in the Industrial Employees Co operative House building Society... They have started erecting multi-storeyed buildings. Not only that they have also captured a part of the land belonging to the municipality and a portion of the road. If proper measures aren't taken, they will soon convert these valuable. & Precious Asset lands of HMDA into Private Concrete Jungle....

So I would be highly obliged if you would kindly take a look into the matter and take some appropriate measures to curb this illegal occupation. I am waiting for your co-operation in this situation.

Endt. No: 1465 Min (Rev., H, I&PR)
Dated 4/11/2024

Thanking you
Yours faithfully,
NIRANJAN RAO
9652999369

(PONGULETI SRINIVASA REDDY)
Minister for Revenue, Housing & I&PR
Government of Telangana.



SANGAREDDY DISTRICT

Lr.No.B1/4298/2025 Dated: 26.05.2025

To
The Revenue Divisional Officer,
Sangareddy Division,
Sangareddy District

Sir,

Sub:- PrajaVani - Sangareddy District & Division - Ramachandrapuram Mandal - Tellapur Village - Prajavani petition filed by Sri G. Niranjan Rao - Detailed report submitted - Reg.

Ref:- A/o. Grievance filed by Sri G. Niranjan Rao vide No JC001/E/2025/00030 & JC001/E/2025/00060

&&&&

I invite kind attention to reference cited, where in the applicant i.e., Sri G. Niranjan Rao has filed a grievance application in Prajavanivide No JC001/E/2025/00060 & JC001/E/2025/00060 regarding illegal encroachment in Govt. Land bearing Sy.No.324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal.

In this regard, it is to submit that, Sri G. Niranjan Rao, Social Worker & Telangana Activist has filed a representation before the Hon'ble Minister for Revenue, Housing & I&PR, Telangana Dated:04.11.2024 and forwarded to this office and stating that, illegal occupation of land in Sy.No 324 situated at Tellapur Village of Ramachandrapuram Mandal, Sangareddy District. Vide this office Lr.No.B/10069/2024, Dated:20.11.2024 has addressed a letter to the District Collector , Sangareddy with a request to kindly address a letter to the Assistant Director, Survey & Land Records, Sangareddy, HMDA to conduct Joint Inspection along with Revenue Officials to survey the subject lands and to fix the boundaries for protecting the Govt. Lands form the encroachers.

Further, the Adverse news published in Golkonda Times News paper with a caption of "**Kasulaku Kakkurthi .. Kabjalaku Erra Tivach**" & in Nava Telangana News paper with a caption of "**C.M., Manthrula Aadeshalu Bekhathar**", Dated: 08.02.2025 in respect of the Sy.No.324 situated at Tellapur village of

(మరిన్ని కథనాలు త్వరలో---)

# రాయితీ పై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

- వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతి ద్వారా పంపిణీ
- రైతు,బంధు, రైతు బీమా అందించడంలో ప్రభుత్వం విఫలం
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** నేటి ఆధునిక కాలంలో వ్యవసాయం చేయాలంటే రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు అందులో ముఖ్యంగా కూలీల కొరత ఉంది యంత్రాలతో సహా యంతో వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తుంది వ్యవసాయ యాం త్రీకరణ పథకం క్రింద బుధవారం వ్యవ సాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై వ్యవసాయ యం త్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వ్యవసాయ పనిముట్లు యంత్రాలు పంపిణీ చేయడం జరిగింద ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ట్రాక్టర్లు ఉంటే ప్రభుత్వ పథకాలు రద్దు అవుతున్నాయనే భయంతో రైతులు ట్రాక్టర్లను తీసుకోడా నికి వెనకడుగు వేస్తున్నారని, ప్రభుత్వాలే సబ్సిడీ ఇస్తున్నప్పుడు ఇలాంటి పద్ధతిని తొలగించడానికి ఆర్డర్ తీసుకురావాలని అన్నారు.

రైతులు ఇతరుల కడుపు నింపే గొప్ప స్వభావం గల వారని, రైతుల కోసం ఎంత చేసిన తక్కువేనని అన్నారు. పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు. వ్యవసాయం చేసి రైతును పెండ్లి చేసుకోడానికి ఎవరు ముందుకు రావడం లేదని, రైతును పెండ్లి చేసుకుంటే రూ.10 లక్షలు డిపాజిట్ చేయాలని కేంద్ర మంత్రి శరత్ పవార్ ప్రకటించడాన్ని స్వాగతి స్తున్నాం అని అన్నారు పంటలకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి వచ్చేలా రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే సూ చించారు. వ్యవసాయ పనిముట్లు నర్సా పూర్ నియో జకవర్గానికి 343 మంది రైతు లకు మంజూరు అయ్యే అవకాశం ఉందని. కానీ నేడు కేవలం 147 మంది రైతులకు మాత్రమే మంజూరు అయ్యాయి, ప్రస్తుతం 71 మంది రైతులకు మాత్రమే వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు.

అర్హులైన రైతులందరికి వ్యవసాయ పనిముట్లు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పనిముట్లనుఅంద జేస్తున్నారని వెల్లడించారు. వ్యవసాయం ప్రోత్సహించడానికి కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, కొనుగోలు కేంద్రాలు, సబ్సీడీ పై విత్తనాలు తదితర పథకాలను తీసుకు రావడం జరిగిందని కాంగ్రేస్ ప్రభుత్వం రైతులకు రూ.15 వేలు ఇస్తామని ఇవ్వలే దని. నాలుగు సార్లు రావలసిన రైతు భరోసా ఒక్కసారి మాత్రమే ఇచ్చారని, ఇప్పటికే రూ.27 వేల కోట్లు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ ఉందని గుర్తు చేశారు. అంతేకాకుండా బోనస్ డబ్బులు కూడా చాలా మంది రైతులకు అందలేదని తక్షణమే అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి దేవ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్, ఏడీఏ సంధ్యారాణి, ఏఓ దీపిక, ఏఈవో దుర్గప్ర సాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్, సుధాకర్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశే ఖర్ రైతులు పాల్గొన్నారు.




# అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

- వికలాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ
- గ్రామసభలో మాట్లాడిన పర్వతాపూర్ సర్పంచ్ తార్యానాయక్

**రామాయంపేట, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల సహాయ సహకారంతో తన గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని, అందుకు ప్రజల సహకారం ఎంతైనా అవసరం అని పర్వతాపూర్ సర్పంచ్ తార్యా నాయక్ స్పష్టం చేశారు. రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామ పరిధిలో పర్యావరణ పరిరక్షణపై గురువారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ తార్యా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యా యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు. ఇప్ప టివరకు గ్రామంలో గ్రామసభ అంటే ప్రజలకు తెలియదని, తన మొట్టమొదటి గ్రామ సభకు ప్రజలందరికీ ఆహ్వానం అందించినట్లు తెలిపారు. అన్ని వర్గాల



ప్రజల సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఉన్నట్లు తెలిపారు. గ్రామ ంలో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. గ్రామంలో నూతనంగా మహిళా భవనం నిర్మించ డానికి సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా నిర్వహిం చారు. గురువారం నాడు మహిళా భవన ముకు శంకుస్థాపన చేశారు.. అదేవిధంగా వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి ఇదులు కల గకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తీర్మానించారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలో డెంగ్యూ వ్యాప్తి నివారణకు డ్రై డే కార్యక్రమం నిర్వహించా



లని నిర్ణయించారు. గ్రామానికి చెందిన చింతల రాములు అనే దివ్యాంగుడుకు ట్రై సైకిల్ లేక ఇబ్బంది పడుతున్నందున సర్పంచ్ తార్యా నాయక్ తన సొంత నిధులతో ట్రై సైకిల్ అందజేశారు.ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ తార్యా నాయక్ పిలుపునిచ్చారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు



**పాపన్నపేట్ ఫిబ్రవరి 26,(సిరి న్యూస్):** మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవనీ ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నార్సింగి ప్రధాన చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిం చారు.డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సరైన పత్రాలు వెంట ఉంచుకోవాల న్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు ప్రవీణ్, వెంకటేష్, తదితరులున్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా గూడూరు శ్రీ గురుపీఠం!!



- ట్రస్ట్ చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్!!

**శివంపేట ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో గురువులకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉండాలని సంకల్పంతో గురు పీఠం నిర్మించడం జరిగిందని, గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. అనతి కాలంలోనే నిర్మితమైన గూడూరు గురు పీఠంలో శుద్ధ నవమి గురువారం సందర్భంగా శ్రీ గురు పీఠం లోని దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో విశేష పూజ కత్తువులు ఘనంగా వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు జరిగాయి. అంతరం గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి పుణ్య దంపతుల సహకారంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. గురు పీఠం ట్రస్ట్ సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, జిన్నారం పెద్దగోని సూర్యం గౌడ్, లిఖిత, సురేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, చిన్న, మరియు దత్తాత్రేయ భక్తులు సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో సత్తా చాటిన గజ్వేల్ విద్యార్థి

- జాతీయ స్థాయిలో తృతీయ స్థానం కైవసం, కళారంబ్ పోటీలకు ఎంపిక
- అభినందించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

**గజ్వేల్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి అర్ అండ్ ఆర్ కాల నీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న ఇ. పవన్ భారత రా జ్యాంగ నిర్మాత బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటం వేసి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతితో పాటుగా జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికయ్యారు. ఒరిస్సా లోని భువనేశ్వర్ లో కెమెల్ఆర్ట్ కాంటెస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 25 వరకు నిర్వహించిన జాతీయస్థా యి చిత్ర లేఖనం పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తృతీయ స్థానం కైవ సం చేసుకోవడంతో పాటు రూ.25 వేల నగదు బహుమతిని స్వంతం చేసుకున్నాడు. అంతేకా కుండా వెస్ట్ బెంగాల్ లో జరిగే కళారంట్ పోటీలకు కూడా ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి కరీముద్దీన్ తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించా రు.



# కొత్త ఒరవడి సృష్టించేనా

- మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్
- కొత్త కలెక్టర్ పై కోటి ఆశలతో జిల్లా ప్రజలు
- భూ కబ్జాలు, ఇల్లీగల్ నిర్మాణాలపై కొరడా ఝులిపించేనా!
- ఫస్ట్ డే అధికారులతో బిజీబిజీ.. గ్రాండ్ వెల్కం చెప్పిన ఆఫీసర్లు





**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి26(సిరి న్యూస్)** మెదక్ జిల్లా కలెక్టర్ గా వచ్చిన ప్రతిమా సింగ్ పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కొత్త కలెక్టర్ పాలనలో జిల్లా నూతన ఒరవడి సృష్టించాలని కోరుకుంటున్నారు. మెదక్ వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాకు ఈమె ను నియమించడంతో మెరుగైన ఫలితాలు రావచ్చని జిల్లా ప్రజలు, ఉద్యోగ, అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే మెదక్, రంగారెడ్డి జిల్లాలో ఆమె అడిషనల్ కలెక్టర్ గా పనిచేసి తనదైన మార్క్ సంపాదించుకున్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పాలన వ్యవహారాలు ఆమె సమర్ధవంతంగా చేపడుతారు. విధుల పట్ల నిక్కచ్చిగా వ్యవహరిస్తారనే పేరుంది.

మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ నియమితులయ్యారు. గురువారం మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ దాదాపు రెండేళ్ల పాటు పనిచేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ సహకార శాఖ, సహకార సంఘాలు, ప్రత్యేక కమిషనర్ మరియు రిజిస్ట్రార్ గా బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రతిమా సింగ్ ను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రిన్సిపాల్ సెక్రటరీ రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. 2019 ఐఏఎస్ బ్యాకి చెందిన ప్రతిమా సింగ్ ఐఐటి రూర్కి లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు.ఈఐఎల్, ఐపిఓఎస్ లలో పనిచేసిన తర్వాత సివిల్స్ లో సెలెక్ట్ అయి శిక్షణ పొందిన తర్వాత మెదక్ కొత్త జిల్లాలో సుమారు రెండేళ్ల పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ గా, రంగారెడ్డి జిల్లా లో అడిషనల్ కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. ఉత్తర ప్రదేశ్ కు చెందిన ప్రతిమా సింగ్ 1990 ఫిబ్రవరి 6న పవిత్ర నగరమైన వారణాసి లోని శివ పూర్ ప్రాంతంలో జన్మించింది.క్రీడాలోనూ ఆమె ఎన్నో పథకాలు సాధించింది. బాస్కెట్ బాల్ విభాగంలో జాతీయ స్థాయిలోనూ రాణించింది.భర్త శుభం శ్రీ ఐఆర్ఎస్ తో పాటు ఇద్దరు కవల పిల్లలున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని వారణాసి కి చెందిన ప్రతిమా సింగ్ ఐఏఎస్ కు సమరవంతమైన అధికారిగా పేరుంది,మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో స్థానిక సంస్థల అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముక్కుసూటితనంతో పనిచేస్తూ ప్రజలు ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారు. డ్యూటీలో సమర్థవంతంగా వ్యవహరిస్తాడనే పేరుంది. వివాద రహితురాలుగా ఉంటూ ప్రజల సమస్యలను విన్నవించుకోగానే ఎప్పటికప్పుడు పరిష్కారం దిశగా ముందుకుసాగుతారు. ప్రతిమా సింగ్ కు డైనమిక్ ఆఫీసర్ గా పేరుంది.మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో పనిచేసే సందర్భంలో ప్రభుత్వం నిర్దేశించిన ఏదైనా కార్యక్రమాలను, పథకాలకు సంబంధించి సక్సెస్ చేస్తారనే పేరు ప్రభుత్వ పెద్దల వద్ద ఉంది.

## కొత్త కలెక్టర్ పై కోటి ఆశలతో ప్రజలు

మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ పై జిల్లా ప్రజలు ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. ఈమె జిల్లాను అభివృద్ధి చేస్తాడని ఆశీస్తున్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో ఎక్కువగా అన్నదాతలు ఎన్నోఆశలు పెటుకున్నారు. మరోవైపు జిల్లాలోని చిన్న శంకరంపేట, తూప్రాన్, మనోహరబాద్, రేగుంట, వెలుర్ద్, శివ్వంపేటు. తదితర మండలాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఉన్నాయి. ఈ కంపెనీలో ఇతర రాష్ట్రాల కార్మికులతో పాటు జిల్లాకు చెందిన వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. జిల్లాలోని మెజార్జి పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోగా కనీస వసతులు కూడా కల్పించడంలేదు. జిల్లాలోని పలు గ్రామాల్లో ఇప్పటికి సరైన రోడ్డు సౌకర్యం లేదు. వర్షాలు కురిస్తే అంబులెన్స్ కూడా వెళ్లలేని గ్రామాలు జిల్లాలో ఎన్నో ఉన్నాయి. జిల్లా అభివృద్ధిలో భాగంగా వీటిపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. ఏ చిన్న జ్వరం వచ్చినా జిల్లాకేంద్రం లోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి వైద్యం కోసం జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వస్తుంటారు. కానీ ఆస్పత్రిలో సరిపోను డాక్టర్లు సిబ్బంది లేక రోగులు నానా అవస్థలు పడుతున్నారు. హాస్పిటల్స్ పై ప్రత్యేక దృష్టిసారిస్తే జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందే అవకాశం ఉంది. మరోవైపు రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోళ్ళు పంట విక్రయించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని అధిగమించి అన్నదాతలకు న్యాయం చేసే విధంగా చూడాలని ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

## భూ కబ్జాలు.. ఇల్లీగల్ నిర్మాణాలపై కొరడా ఝులిపించేనా..!

మెదక్ జిల్లాలో భూ కబ్జాలు, ఇలీగల్ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా మెదక్ జిల్లా కేంద్రం, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలతో పాటు హెచ్ఎండిఏ పరిధిలోని మనోహరాబాద్, శివ్వంపేట, నర్సాపూర్, తూప్రాన్ మండలాల్లో భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా ఆసైన్స్, ఇరిగేషన్, దేవాదాయ, వక్ఫ్ భూములకు ఎసరు పెటునట్లు తెలుస్తోంది. జిల్లాలోని తహశీల్దార్లు, సబ్ రిజిష్టార్లు అక్రమార్కులకు అండగా ఉంటూ ఇలీగల్ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. అక్రమార్కులకు మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులు వత్తాసుపలుకుతున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టి సారిస్తే కోట్లాది రూపాయల విలువ గల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు.

## ఫస్ట్ డేనే అధికారులతో బిజీ బిజీ..

మెదక్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమా సింగ్ ఫస్ట్ డే నే అధికారులతో బిజీ బిజీగా గడిపారు. ఆయా శాలలపై అధికారులతో మాట్లాడారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి మాధవి, పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున డిఈఓ విజయ తో చర్చించారు. మంచి ఫలితాలు తీసుకురావాలని ఆమె ఆదేశించారు. ముందుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఆయా శాఖల ఉన్నతాధికారులు, జర్నలిస్ట్ సంఘాల నేతలు పూలమొక్కలు ఇచ్చి గ్రాండ్ గా వెల్కం చెప్పారు.

# అందరం కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

- కలెక్టర్ ను కలిసి వెల్కమ్ చెప్పిన జర్నలిస్టు సంఘాల నేతలు
- శాలువాతో సన్మానించి పూల మొక్క తో స్వాగతం

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి26(సిరి న్యూస్ )**మీడియా ప్రతినిధులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని మనమంతా కలిసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.కలెక్టర్ ఛాంబర్ లో తనను కలిసిన మెదక్ జర్నలిస్టులతో కలెక్టర్ ప్రతిమా సింగ్ కొద్ది సేపు మాట్లాడారు.జిల్లాలో అడిషనల్ కలెక్టర్ గా ఇక్కడ పనిచేసిన అనుభవం తో జిల్లా అధికారుల టీం వర్క్ తో జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా ఉంచుతానని దీమావ్యక్తం చేశారు.సమస్యలు ఉంటే నేరుగా తనదృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులను కలెక్టర్ కోరారు. జర్నలిస్టులు శాలువా తో సన్మానించి పూల మొక్కతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నేతలు కంది శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి, నాగరాజు,రాజశేఖర్,ప్రకాష్, రఘు, ఊశయ్య లతో పాటు డిపిఆర్ఓ రామచంద్ర రాజు, సిబ్బంది బాబురావ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

## మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు.గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ ,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓను, ఇంటర్ విద్యార్థి గారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.




# మెకానికల్ బాజాసే ఇండియా 2026 పోటీలు

- గురువారం స్టాటిక్, డైనమిక్ ఈవెంట్ల పరీక్షల నిర్వహణ
- మెదక్ జిల్లాలో ఈ పోటీలు జరగడం అభినందనీయం
- -మెదక్ ఎస్ పి డి.వి. శ్రీనివాసరావు

**నర్సాపూర్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** బివి రాజు ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న మెకానికల్ బాజా సే ఇండియా 2026 గురువారం మొదటి రోజు ఈవెంట్ లో బగ్గీల టెక్నికల్ విషయాలపై విస్తృతస్థాయి పరిశీలనలు జరిగాయి. బాజా సే ఇండి జాయింట్ కన్వీనర్ డా. వి. మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా పరింటెండెంట్ అఫ్ పోలీస్ డి.వి. శ్రీనివాసరావు అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, మెదక్ జిల్లా ఎస్.మహేందర్ పాల్గొన్నారు. బాజా సే ఇండియా పోటీలను జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డి.వి .శ్రీనివాసరావు జెండా ఊపి బ్రేక్ టెస్ట్ , టెక్నికల్ ఇన్స్పెక్షన్ స్టాటిక్ ఈవెంట్లను ప్రారంభించారు వారు మాట్లాడుతూ పోటీలు మెదక్ జిల్లాలో జరగటం అభినందనీయమని ఈ పోటీలు విద్యార్థుల బవిషత్తుకు దిశా నిర్దేశం ఉద్యోగ కల్పన దూదపడతాయని పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్ గొప్పతన్నాని ప్రసంశించారు. అనంతరం బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ వారితో మాట్లాడి వివరాలు నిర్వహణ పద్ధతుల గురుంచి తెలుసుకున్నారు. మెకానికల్ బాజా సే ఇండియా 2026 టెక్నికల్ ఇన్స్పెక్షన్బ్రేక్ టెస్ట్ ,స్టాటిక్ ఈవెంట్లు - డిజైన్,సిఏఈ,ద్రోణాచార్య ఈవెంట్ ,వాలిడేషన్ ఈవెంట్డైనమిక్ ఈవెంట్లు , యాక్సిలరేషన్ ఈవేంట్,స్లెడ్ పుల్ ఈవెంట్ సాంకేతిక నైపుణ్యాలను, వాహన రూపకల్పన సామర్థ్యాన్ని ప్రతిభను పరీక్షించే ఉద్దేశంతో నిర్వహించబడ్డాయి ఆల్-టెరైన్ వెహికల్స్ (ATV) రూపకల్పన, తయారీ రేసింగ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం సాగుతుంది

### తెలంగాణ జట్ల ప్రతిభ:

ఈసారి తెలంగాణ రాష్ట్రం నుంచి 10 ప్రతిభావంతమైన జట్లు పోటీలో పాల్గొంటున్నాయి.వీరిలో అత్యుత్తమంగా నిలిచే జట్టుకు "తెలంగాణ గౌరవము" పురస్కారం అందజేస్తారుజాయింట్ కన్వీనర్ డా.వి.మురళి కృష్ణ మాట్లాడుతూ ఉత్కంఠభరితమైన టెక్నికల్ ఇన్స్పెక్షన్, బ్రేక్ టెస్ట్ , యాక్సిలరేషన్ మరియు స్లెడ్ పుల్ వంటి డైనమిక్ పరీక్షల్లో ఈరోజు 10 జట్లు టెక్నికల్ ఇన్స్పెక్షన్ పూర్తి చేస్తామని చెప్పారు.పోటీ విధానం పై వారు మాట్లాడుతూమొత్తం 1000 పాయింట్లకు గాను స్టాటిక్ మరియు డైనమిక్ ఈవెంట్లు నిర్వహించబడుతున్నాయి. ఈ పాయింట్ల ఆధారంగా తుది ఓవరాల్ ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. ఇవే కాకుండా మార్చి 2 మరియు 3 బి వి రాజు ఇన్స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (BVRIT)ఆధ్వర్యంలో HR మీట్ నిర్వహించబడుతుంది. ఇందులో పరిశ్రమ నిపుణులతో పరిచయాలు, ఉద్యోగ అవకాశాలు, స్పాట్ ఆఫర్లు వంటి విలువైన అవకాశాలు పాల్గొనే. విద్యార్థిని విద్యార్థులకు లభిస్తాయి. ఈ కార్యక్రంలో శ్రీ బాల్‌రాజ్ సుబ్రమణ్యం, బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె .సి ఓరా, అడ్వైసర్, బాజా సే ఇండియా, శ్రీ లలితా పాత్ర, ప్రణవ్, జోయెల్ థామోస్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దుబే, ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, బాజా స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# పాంబండ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**శివంపేట ఫిబ్రవరి 26 ( సిరి న్యూస్ )** శివ్వంపేట మండలం పాంబండ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల బాధ్యతలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పాఠశాల సిబ్బంది తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుమ్ముల రుత్విక్ వ్యవహరించగా అశ్వంత్, వరుణ్ తేజ్, సుశాంత్, తరుణ్, సారిక, రమ్య, ప్రణీత, దీక్షిత, అద్వైత, రక్షిత మరియు స్పందన ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, శ్రీనివాస్ పర్యవేక్షించారు.



# రోడ్డు భద్రతపై పోలీస్ అవగాహన

**మనోహరాబాద్, ఫిబ్రవరి 26. సిరి న్యూస్.** రోడ్డు భద్రతపై పోలీసులు ఉద్యోగులకు, కార్మికులకు అవగాహన నిర్వహించారు. ఆలీవ్ , ఆలివ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మనోహరాబాద్ మండలంలోని రామాయపల్లి గ్రామ శివారులో ఉన్న ఇండస్ మెడికేర్ కంపెనీలో స్థానిక ఎస్సై సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడం కోసం ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ముఖ్య లక్ష్యమని తెలిపారు.



# పోలీస్ శాఖకు రెండు పెట్రోల్ బంకులు మంజూరు

## భూమిపూజ చేసిన ఎస్పీ శ్రీనివాస రావు

**మెదక్ ఫిబ్రవరి 26(సిరిన్యూస్)** మెదక్ జిల్లా పోలీస్ శాఖకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ)కి సంబంధించిన రెండు పెట్రోల్ బంకులు మ ంజూర య్యాయ ని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు గురువారం తెలిపారు.



ఈ రెండు పెట్రోల్ బంకుల్లో ఒకటి శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో, రెండవది మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన (ఆవుసులపల్లి పరిధిలో) ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు.శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉండగా, ఆవుసులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ రెండు పెట్రోల్ బంకులు పూర్తిగా పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబడతాయని, నిర్మాణ పనులు పూర్తైన అనంతరం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, సీఐ లు జర్జ, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఎసై లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



గజ్వేల్ : ఫిబ్రవరి 26 (సిరి న్యూస్) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రచయిత గాయకులు రాయరావు విశ్వేశ్వర రావు అన్నారు. గురువారం రోజు ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మా మాతృమూర్తి కీర్తిశేషులు రాయారావు విజయలక్ష్మి జ్ఞాపకార్థం మా కుటుంబ సభ్యుల సౌజన్యంతో వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యా, వైద్యం, కళా రంగం, స్వావలంబన, యువతకు స్ఫూర్తి సమాజసేవ ఇలా వివిధ రంగాలలో ప్రతిభక నబరుస్తున్న వారిని గౌరవించాలనే ఉద్దేశంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వచ్చే ఆదివారం వచ్చే నెల 1వ తేది ఉదయం 10 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు గజ్వేల్ లోని టిపిటిఎఫ్ ఉపాధ్యాయ భవనంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులతో పాటు, ప్రముఖ జర్నలిస్ట్ కళారత్న, హాస్యావధాని శంకరనారాయణ పాల్గొంటారని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, వసంతలక్ష్మి, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో.. ముగ్గురు వ్యక్తులకు రూ.30 వేల జరిమానా




- మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరం
- వాహనదారల్లో అవగాహన కోసమే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వాహణ
- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ యం.మురళి

గజ్వేల్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్) మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరం, డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడితే జరిమానాతో పాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని వాహనదారులను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి హెచ్చరించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, ఎస్ఐ నరేష్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్డు, క్యాసారం ఎక్స్ రోడ్డు, తూప్రాన్ రోడ్డు, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రావడం జరిగింది. గురువారం రోజు వారిని గజ్వేల్ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సి. మనీవీర్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి ముగ్గురు వ్యక్తులకు రూ. 10 వేల చొప్పున రూ.30 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికే కాకుండా రోడ్లపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని, ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి రూ.10 వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజలతో పాటు వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# సామాజిక సమరసతా క్యాలెండరు ఆవిష్కరణ

- నేటి సమాజానికి
- కులమత భేదాలకు అతీతమైన సమాజ నిర్మాణం అత్యంత అవసరం
- సామాజిక సమరసతా వేదిక అఖిల భారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్



గజ్వేల్ ఫిబ్రవరి 26 (సిరి న్యూస్) సంత్ శిరోమణి గురు రవిదాస్ 650వ జయంతి ఉత్సవాల సందర్భంగా సామాజిక సమరసతా వేదిక గజ్వేల్ ఆధ్వర్యంలో క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సామాజిక సమరసతా వేదిక అఖిల భారత కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ బోధించిన సమానత్వం, మానవత్వం, కులమత భేదా లకు అతీతమైన సమాజ నిర్మా ణం నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఆయన జీవితం సామాజిక న్యాయం, సోదరభావం, సేవా భావానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. సామాజిక సమరసతా వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ ఆనాటి పాలకుడు సికిందర్ లోడి బలవంతంగా అనేక మందిని మతం మార్చేవాడని, సంత్ రవిదాసును ఇస్లాం మతం లోనికి మార్చడం కోసం పీర్ సద) అనే వ్యక్తిని పంపించి ఎంతో వత్తిడి చేశారని స్పష్టం చేశారు. సంత్ రవిదాస్ ప్రాచీనమైన, స్వచ్ఛమైన వైదిక ధర్మాన్ని వీడి నేనెందుకు మతం మారాలని, తన ప్రాణం పోయినా మతం మారనని చెప్పారని తెలిపారు. రవిదాస్ బోధనలకు ఆకర్షితుడై పీర్ సద) తన పేరును రామదాసుగా మార్చుకొని రవిదాసుకు శిష్యుడు అయ్యాడని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ అశ్విన్, డాక్టర్ సురేష్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ నాగేందర్, సోమేందర్, కాశమైన సందీప్ కుమార్, పొందరి, మోచి కుల సంఘం సభ్యులు భైరి రవి, ఆనంద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ప్రమాణ కోసం సర్వం సిద్ధం

- ప్రతిభ, అనుభవ పూర్వక అభ్యాసంతో అబ్బుర పరచనున్న వార్షిక వేడుక

పటాన్ చెరు, ఫిబ్రవరి 26, (సిరి న్యూస్) : ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఉత్సవం 'ప్రమాణ 2026'ను హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 27, 28 తేదీలలో నిర్వహించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మార్గదర్శనం లో స్టూడెంట్ ఆర్గనైజింగ్, లీడర్ షిప్ కమిటీ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తుంది. ముందస్తు వేడుకల తో ఈ యేడాది ప్రమాణ ఆరంభమైంది. ఇందులో నృత్య, పాటల పోటీలు, ఆటో ఎక్స్ పో, ముఖాముఖి చర్చలను ఈనెల 24 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ ఈవెంట్లు అన్నింటిలో హైదరాబాద్ ప్రాంగణ అధికార మస్కట్ రోరోను ప్రదర్శిస్తున్నారు. ఇక తొలిరోజు ప్రమాణ 2026 ఆటో ఎక్స్ పో తో శుభారంభం కానుంది. ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి ప్రదర్శనతో పాటు హైఎనర్జీ డీజే సెట్ వంటివి అలరించ నున్నాయి. చివరి రోజు, ఈనెల 28 న, కశ్యప్ ప్రదర్శనలు, డీజే స్వాటెక్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం ప్రదర్శనను ప్రేక్షకులు వీక్షిస్తారు. వాటికి నృత్యం, సంగీతం, నాటకం, సాంస్కృతిక యుద్ధాలు వంటి ఉన్నత స్థాయి పోటీలు జత కలుస్తాయి. వీటికి అదనంగా, మూడు రోజులు - మూడు అనుభూతులు పేరిట మోటార్ స్పోర్ట్స్, గ్లామ్ అండ్ గాలా, ప్రధాన పాత్ర వంటి ఇతి వృత్తాలతో నిర్వహిస్తున్నారు. ప్రమాణ ఉత్సవం కంటే ఎక్కువ. ఇది ఆచరణతో కూడిన అనుభవ పూర్వక అభ్యాసం. ప్రణాళిక, బడ్జెట్, అమలు, సమన్వయం, సమయ నిర్వహణ వంటి విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు అవసరమైన అన్ని ప్రధాన జీవన నైపుణ్యాలను ఆచరణాత్మకంగా నేర్చుకుంటారు. మరీ ముఖ్యంగా, ఆనందాన్ని ఆస్వాదిస్తూ నేర్చుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బాధ్యత, వేడుకల సమతుల్యత ప్రమాణ కు నిజమైన నిర్వచనం అని ప్రమాణ విస్తృత ప్రభావాన్ని క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ వివరించారు. మొత్తం మీద, ప్రతిభ, నాయకత్వం, అభ్యాసం వంటివి తరగతి గదికి మించి నేర్చుకునే శక్తివంతమైన వేదికగా ప్రమాణ 2026 నిలుస్తుందన్నారు.

# హెచ్ఆర్ఏ అమలు కోసం కృషి చేయాలి !

- ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన టిఆర్టియు టీఎస్ సంఘం



పటాన్ చెరు, ఫిబ్రవరి 26, (సిరి న్యూస్) : పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఉపాధ్యాయులు ఉద్యోగుల కు 24 శాతం ఇంటి అద్దె సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని డివిజన్ పీ ఆర్ టీ యు టీ ఎస్ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు గురువారం ఉదయం పటాన్ చెరు పీ ఆర్ టీ యు టీ ఎస్ డివిజన్ సంఘ బాధ్యులు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి 24% ఎచ్ ఆర్ ఏ అమలు పై వినతి పత్రం సమర్పించారు. జీ ఎచ్ ఎం సి పరిధి విస్తరణ నేపథ్యంలో జీ ఎచ్ ఎం సి సరిహద్దుల నుండి 8 కి.మీ దూరంలో ఉన్న గ్రామాలకు 24% HRA వర్తింప జేయాల్సి న అవసరం ఉందని వివరించారు. ఈ విషయంపై జిల్లా శాఖ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ రోడ్లు, భవనాల శాఖ ద్వారా సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారన్నారు. అయితే సర్వే రిపోర్ట్ సమర్పణలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ని కలిసి విషయాన్ని తెలియజేశారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో ఫోన్ లో మాట్లాడి, రెండు రోజుల లోపు సర్వే పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు ఎమ్మెల్యే కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఎమ్మెల్యే ని కలిసిన వారి లో జిన్నారం మండల ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్, పటాన్ చెరు మండల అధ్యక్షులు యం. విఠల్ రెడ్డి, అమీన్ పూర్ అధ్యక్షులు ఆనంద్, రామచంద్ర పురం మండల ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామానుజం, పటాన్ చెరు మండల అసోసియేట్ అధ్యక్షులు ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.

# ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలి!

- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**రామాయంపేట, ఫిబ్రవరి 26(సిరి న్యూస్)** శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ప్రజలపై ఉండాలని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం రామాయంపేట పట్టణంలోని కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పున: నిర్మాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు మెదక్ జిల్లా ప్రజలందరిపై నిండుగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ పల్లె జితేందర్



గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు.ప్రవీణ్, చౌదరి చరిత,మద్దెల మాధవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు Y. రమేష్ రెడ్డి, రామాయంపేట బిజెపి అధ్యక్షుడు భానుప్రసాద్, పార్టీ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఉమా మహేశ్వర్ , హస్నోదిన్, శ్రీకాంత్ సాగర్, శ్రవణ్ గౌడ్,పాతూరి సాయి, శ్రీనివాస్ నాయక్, వంజరి మహేష్, పోల్కం నాగార్జున, రొయ్యల మధుకర్, మర్కు రాజు సాగర్, పోచమ్మల అశోక్, అల్లాడి వెంకటేష్, మేక్కొండ వంశీ సాగర్, సరాఫ్ నిఖిల్ తో పాటు గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి, సుందర్ సింగ్, అర్జున్ సింగ్ తో పాటు మరికొంత మంది పాల్గొన్నారు.

# బెస్త రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గొల్పర్తి గ్రామంలో మరణించినటువంటి బెస్త రాములు అకాల మరణంతో చనిపోవడం జరిగింది .ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు,ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ రాజు సేటు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, దానికి వెంటనే స్పందించిన కౌన్సిలర్ వారికి 5000 సహాయం చేశారు. అలాగే 50 కిలోల బియ్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బెస్త రాములుకు ఎలాంటి విషయంలో అయినా ఆయనకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గోల్పర్తి కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు ఎర్రం సత్యనారాయణ, సాదుల పరుశురాం తోటవాలి యాదగిరి పచ్చంటి రాము, పచ్చంటి యాదగిరి ,చింతకింది సీను తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన కలెక్టర్!

**తూప్రాన్ ఫిబ్రవరి 26 సిరి న్యూస్** తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను బుధవారం అర్ధరాత్రి అకస్మిక తనిఖీ చేస్తున్న సమయంలో గొడవల కారణంగా గాయాలు కావ డంతో చికిత్స కోసం గాయాలతో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందుతున్న వ్యక్తితో తో మా ట్లాడి సిబ్బంది పనితీరు ఆసుపత్రులలో ఏ వి ధమైన వైద్య సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు

ఆస్పత్రి విభాగాలను పరిశీలిం చారు విధుల్లో ఉండాల్సిన సిబ్బంది ఉన్నారా లేరా అని ఆరా తీశారు అర్ధరాత్రి ఆక స్మిక తనిఖీలో డాక్టర్లు స్టాఫ్ నర్సులు పారామెడికల్ సిబ్బంది ఇతర వైద్య సిబ్బంది అందరూ విధుల్లో ఉన్నందున హర్షం వ్యక్తం చేస్తూ జి ల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు . రాత్రి వేళల్లో విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండడం హర్షించ దగ్గ విషయమన్నా రు ఇదే స్ఫూర్తి తో ఇంకా మెరుగైన వైద్య సేవ లు అందించాలని డ్యూటీ డాక్టర్స్ మణి బాబు స్వాతి సిబ్బంది ప్రవీణ్ సిస్టర్స్ కు కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు







# అర్ధరాత్రి కలెక్టర్ విస్తృత తనిఖీలు

- సిబ్బంది సమయపాలన , రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, రామాయంపేట
- ఆస్పత్రి పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట, ఫిబ్రవరి 26(సిరి న్యూస్)** పేద ప్రజలకు మెరుగైన వైద్యం, మరింత ఉచిత, నాణ్యమైన వైద్యం అందడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారంఅర్ధరాత్రి రామయంపేట పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, వైద్యశాలలను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రాత్రి 12 గంటల సమయంలో రామాయంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు . అర్ధరాత్రి 12 గంటల సమయంలో రామాయణపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించగా నైట్ డ్యూటీ లో ఉండాల్సిన డాక్టర్లు, నర్సులు పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉన్నారా. ?లేదా? అని పరిశీలించారు. రోగులకు అందిస్తున్న ఎమర్జెన్సీ కేసుల వివరాలు, ఆస్పత్రి పనితీరు సుదీర్ఘంగా పరిశీలించారు .అనంతరం ఆయన రామాయంపేట నుండి తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ,నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి వెళ్లారు. అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలో అన్ని వైద్య శాలల్లో డాక్టర్, స్టాఫ్ నర్సులు,పారామెడికల్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది అందరూ విధుల్లో నిమగ్నం అయినందున హర్షం వ్యక్తం చేస్తూ ..జిల్లాలో వైద్య సేవలు గతంలో కంటే చాలా మెరుగైనవని సంతోషం వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో ,సెలవు రోజుల్లో,పండుగ పూట కూడా ఎప్పుడూ ఆకస్మిక తనిఖీ చేసిన కూడా ఆరోజు విధుల్లో ఉండాల్సిన వైద్య సిబ్బంది విధుల్లో ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇదే స్ఫూర్తి తో ఇంకా మెరుగైన వైద్య అందించాలని వైద్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి ఆశీస్సులు అందుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య

**రామాయంపేట, ఫిబ్రవరి 26 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య గురువారం నాడు తొగుట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి దర్శనం చేసుకున్నారు. ఆమె తన భర్త, కౌన్సిలర్ అయిన గజవాడ నాగరాజు తో కలిసి స్వామివారికి పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య కు, ఆమె భర్తకు ఆశీస్సులు అందజేశారు. ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికి పాటుపడాలని వారికి ఉద్బోధించారు. ప్రజల బాగోగులను చూసుకుంటూ, వారి మెప్పును పొందిన వారే నిజమైన నాయకులుగా సమాజంలో చలామణి అవుతారని తెలిపారు. చైర్ పర్సన్ లావణ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రజలు అధికారం కట్టబెట్టారని, వారీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లప్పుడూ ప్రజా సేవయే పరమావధిగా భావించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

